కథానిక

.... బధిరాంధులు

మురారి

వానాకాలం పోయింది. చలికాలం వస్తూంది. పట్నానికి పరుగెత్తేకారు స్టేజీకో ఆగింది - దిగుతున్నారు జనం. మూగేరు ఎక్కేజనం. కూలికోసం' కూటికోసం, బ్రతుకుకోసం, కాపరాన్ని చెక్కుపెట్టెల్లో లేకపెట్టెల్లో తట్టల్లో యిముడ్చుకొని పిల్లలతో తల్లులతో పొగాకుకంపెనీల్లో పనికి బయల్దేరారు.

ఆకార్లో అప్పుడెక్కే వాళ్ళు సగానికి తెక్కువ పొట్టచేత పట్టుకొనిపోయే కూలీలే. మగాళ్ళు చాలా తక్కువ. ఆడవాళ్లేఎక్కువ. తొలిగి దారిచ్చే జనంలో గుండా, నిలువెత్తు మనిషి తోలు జంఖంలో తోటాల పిస్తోలు మనిషి. పొరేదేసి కళ్ళమనిషి సూటుతో హేటుతో ఎక్కాడుకాడు.

సామానులు కాపుపై వేస్తున్నారు. క్రింద కొకడు అందిస్తుంటే పైనొకడు అందుకుంటూ, ఒకపెట్టె చాలా బరువుగావుంది. మగాడు నిగడి ఎత్తితేగాని లేవలేదు పైకి. "ఎంతోబరువుగావుంది. జాగ్రత్త"ని హెచ్చరించాడు పైవానితో. సంభాషణ విన్నాడు. సాలోచనగా చూచాడు యిన స్పెక్టరు. వెంటనే క్రిందికిదిగి అవమన్నాడు పెట్టెను. పైనున్నవాడు పరికిస్తున్నాడు. యిన స్పెక్టరుకు దారిలో పూలబుట్ట ఎదురైంది. ఈవారంలో వారభలం ఆసుకొని ఆ దాసు సూచించిందని గుర్తుకొచ్చింది. తానేదో శోధించినట్లు ఆత్రంగా, ఆ రంగులేని రేకు పెట్టెమీదగాడు, పెట్టెలోని బరువుమీద, ఆబరువున్న సరుకుమీదపడ్డది యిన స్పెక్టరు నిఘా. "రవాణా వస్తువులలో మార్పువచ్చిందేమో" ననుకున్నాడు కాపుసారా. ట్యూబుల్లోగాకుండా చర్మపు సంచులలోగాకుండా ఈ పద్ధతిలో గూడా పోవచ్చును "అన్నాడు. కొత్త భాష దొరికిందనుకున్నాడు.

"ఎవరిదీ పెట్టె" అని గద్దించాడు. బూటు పెట్టెపైపెట్టె మాట్లాడకుండా వచ్చి తాడు విప్పుతున్నది ఈరమ్మ. తాళంలేని, రంగులేసీ రేకు పెట్టెకు చుట్టిన తాళ్ళను.

అందరూ మూగి ఆశ్చర్యంగా నోళ్ళు మూసి, కళ్లు తెరిచి, చెవులు రిక్కించి నిశ్శబ్దంగా చూస్తున్నారు.

ఇంత వరకూ ఈరమ్మ పెట్టెలోవున్న వేంటో అమెకు తెలుసు. లేనివి తెలియదు. "ఏమిటో వుందని లేకుంటే యిన స్పెక్టర్ గారి సోదా జరుగుతుందా" అని అందరూ అనుకుంటున్నారు లోలోపల.

ఈరమ్మపై అనుమానం అంటే ఈరమ్మ పెట్టెపై అనుమానం అమెను నిజంగా అవమానించడమే. ఇది అవమానంగా ఎవరూ అనుకోలేదు. ఎందుకంటె అమెకు తెల్లటి దుస్తుల్లేవు. దాబు దర్పంలేదు. చదువులేదు. అధికారంలేదు. ఉద్యోగంలేదు. "అదే ఏ హూడులో నున్నవాని పెట్టె చూడగలవా, ఏ డార్లెట్ చీర కట్టురున్న మనిషి పెట్టె సోదా చేయగలవా" అని గొణుక్కున్నదొక ముగగొంతు.

అమెకు వున్నదిగూడా వున్నది. తన కర్కిమీద, తన భవిష్యత్తుమీదనమ్మకం. బాధ్యతతో పని చేస్తుంది ఈరమ్మ బ్రతుక్కోసం కష్టపడుతుంది, కష్టంతోనే బ్రతుకుతుంది. లంచం పుచ్చుకోదు. లంచం యివ్వదు, వొర్కి లొంగదీసుకోవాలనుకోదు, ఒకరికి లొంగదు. చెమటోడ్చి పనిచేస్తుంది, శ్రమకు తగ్గ ఫలితం కోడకుంది, యివ్వకపోతే పొట్టజూసి పెట్టకుంటుంది. అలా పెట్టనంటే అందరితోనూ, అందరికోసం, నిలబడుతుంది, అవసరమైతే పస్తుంటుంది. కానెవ్వరికీ భయపడదు, భయపడేపని ఈరమ్మనలు చేయదు, అందుకే పెట్టె తెరిచింది.

అందరికళ్లూ ఆ పెట్టెలోవున్న వంగ బియ్యాన్ని, నూనె సీసాల్ని, చెంబూ, కంచం గ్లాసునీ, కట్టెలెత్తుని, పాతగుడ్డల్ని, సాంబారు కారాన్ని చూచినై. ఆశపడ్డ యిన స్పెక్టరుకు శోషవచ్చినంత పనైంది. తేలిగ్గా వెళ్ళి కాళ్లో హచ్చుకొన్నాడు యిన స్పెక్టరు కానేదో పోగొట్టుకున్నట్టు. లేని గంభీరం తెచ్చుకొని, అందుకుంది కారు స్వీకు. మీసాల్లేని నోళ్ల మిన్నకునైనై. మీసాలున్న నోళ్ల గునగుసలాడినై దుసదుసలాడినై మీసాలు తిప్పినై.

"రాపుసారాయనుకున్నట్టుంది" అన్నదొ బుర్రమీసం.

"ఆ పెట్టెలో ఎందుకు, ట్యూబుల్లో పొటంలే" అన్నదింకో గొంతు.

"అసలు బీళ్ళు పట్టుకోదలిస్తే కాపుసారా పొయ్యేదారే తెలియటంలేదా? అని వొక రంపె.

"అన్న మాటమాత్రమన్నవి. అదంతా బహిరంగ రహస్యమే" అని అన్న మాటకు అందరూ పక్కున నవ్వారు.

ఆ నవ్వులు యిన స్పెక్టరు శరీరంలో చిరుంద్రి రప్పల్లా గుచ్చుకొన్నై. వెనక్కు తిరిగి చూచాడు, ఎవరూ గమనించ నట్టుంది బుర్రమీసాల ధోరణి తోడుగా సాగుతున్నది. అందరూ అయనకు వంత పలికి నట్టుగా పకాలున వవ్వసాగారు.

ఇనస్పెక్టరు హాటుగా నూటిగా బుర్రమీసాలవేపు చూచాడు. ఎర్రజీరలుపడ్డకళ్ళతో.

తనకుమీశాడని గమనించని బుర్రమీసాల అసామి.

"కొత్త ఖాతాకోసంలే పాపం" అన్నాడు.

అప్పుడెవ్వరూ నవ్వలేదు - సంభాషణ వక్రమై తిరిగింది. కాదు గమ్యంచేరి ఆగింది. అందరూ దిగుతున్నారు.

యిన స్పెక్టరు ఆ బుర్రమీసాల అసామి దగ్గరకొచ్చి "మీరు కాన్స్టేషనుదాకా రాండి అన్నాడు.

బుర్రమీసాల గుండె గతుక్కుమంది. తనేం తప్పు చెయ్యలేదు. యింతదాకా వంత పాడిన వాళ్ళంతా ఒకరి మొగం ఒకరు చూచుకొని చల్లగా జారుకున్నారు. దిగీ దిగటంతోనే మిగిలింది యిన స్పెక్టరు - ఈబుర్రమీసాల అసామీ.

బుర్రమీసాల బుర్రకెక్కి పోయింది, తాను నిజమే అన్నాడు. అబద్ధంగాదు. యదార్థమే. వున్నమాట అంటే వున్నవూరే అప్పిరాదంటారు. ఇది తనవూరుకూడా గాదే! అందులో పోలీసు యిన స్పెక్టరు తనకెరిగిన పెద్దలెవరూ లేరు. వున్న సీమని చెప్పగలరు చెప్పినా ఎంతాడా అయన అనే అలోచనతో ఏమి తోడక మరకొండు చదువుల జ్ఞాపకానికొచ్చి "వంకేలుకెళ్ళి వస్తానండీ" అని పాకీదాన్లా కెళ్ళాడు. నిజంగానేఒంకేలుగాడు, రెండేళ్ళ గూడా వచ్చినై బుర్రమీసాల అసామికి. అరగంటదాకా ఆ మునిసిపాలిటీ దొడ్లోనే వున్నాడు అసామి.

పావుగంట వేసిన యిన స్పెక్టర్ స్లేషన్ కెళ్ళి యిత్తడు జవాన్లను పంపాడు "బుర్రమీసాల అసామీని వట్టకరమ్మని."

అసామి బైటకొచ్చి యిన స్పెక్టరు లేనిచోటుదప్పి కన్ను కొట్టపోయిందనుకొని, ఏదారిదొరక్క మంగళిషాపులో కెళ్ళాడు అసామి. గడ్డం చేరుతో మీసాలు తీయించి బైటకొచ్చాడు.

యిద్దరు జవాన్లు "మీసాల" మనిషికై వాకబ్ చేయటం విని అసామి మనసులో తిష్టుకున్నాడు మీసాలు.

యిన స్పెక్టరు బాధ భరించలేక జవాన్లు ఓ బుర్రమీసాలున్న వ్యక్తిని స్టేషనుకు తీసికెళ్ళారు.

"యిందాక కార్లోవచ్చింది నువ్వేగా?" గద్దిస్తూ అన్నాడు,

"నే నిన్నునే వచ్చాను. నే కాదండీ" అంటే వినేదెవరు?

"నీవు కాదనేదెందుకో నాకు తెలుసు అరవకుండా ఆ వక్కనుండు. చూస్తా నీ సంగతి"గుర్రుమంటూ యిన స్పెక్టరు.

మీసాలున్న మనిషి మిటకరించాడు గుర్రు లతో సమావేశాలకు అనుకూలం.

అన్ని ప్రయత్నాలు అప్రయత్నంగానే జరిగాయి. గంటలు ఘడా ఘడా మ్రోగాయి. కృష్ణలంకలో ఉన్న మహందరకు - ఇళ్ళు అగ్నిదేవుడికి అప్పగించి - గట్టుమీదకు ప్రయాణాలు సంభవించాయి. అధికారుల సందర్శనం ఆలస్యంగా గాని కాలేదు. వ్యాపార వ్యవహారాల్లో మార్పులు ఈ ఉద్యమం యెంత మంచిదో అంత మంచిది. అవును జీవిత వ్యాపారాలే తలక్రిందులయ్యాయి. పెట్టుబడులు యెక్కడనుండి తెచ్చి పెట్టాలి? ఇప్పటికే అప్పులై తున్నాం. ఉన్నయిన్ని తగులబడ్డాయి. స్నేహితులతో సమావేశాలు: అవశ్యమా కావలసి వచ్చాయి. పంటిమీద బట్టలతో లేచి వచ్చిన తదనాత పిల్లా, జల్లాతో స్నేహితుల యిళ్ళమీదనే వెళ్ళి పడక ఏం చెయ్యం, అన్నీ అనుకూలంగానే జరిగాయి.

చేపం: కుటుంబ సమస్యలు దారికి వచ్చి మనశ్శాంతి లభిస్తుంది ... కుటుంబ సమస్యలు గోదారికి కాదు-నేదుకృష్ణ ఒడ్డుకే వచ్చాయి. మా కుటుంబంలో కొంత మంది అగ్నిప్రమాదంలో యిరుక్కుని మరణించారు. మనశ్శాంతి ఎక్కడిదయ్యా! నిద్దాంతీ! నీ మాయ నిద్దాంతం కాని!

వృషభం: సహాయపడటం వంటి కార్యక్రమాలలో ..... ఎవరికి నాయనా సహాయ పడటం? మంచం పోయే, కందంపోయే, బియ్యం ఉప్పు పప్పు సమస్తమూ పోయాయి నాయనా! సహాయక కార్యక్రమాలు ఎవరికో చేయడం కాదుతండ్రీ. మాకే... మాకే... ఎవరు చేస్తారు?

మిథునం: సహాయపడగలమన్నవారు సమయంలో తప్పుకొని అవకాశాలున్నవి ..... అవును అలానే కనుపిస్తున్నది. అడ్డుపన్నవాళ్ళం అన్నికాలిపోయి బైటపడ్డా, సహాయపడగలమని ఎవరో అధికారులు అంటున్నారు. చేతికి వచ్చేదాకా నమ్మకం ఏమిటి? అందుచేత సహాయం తప్పుకొనే అవకాశాలే ఎక్కువ కనబడుతున్నాయి.

కర్కాటకం: వ్యాపార వ్యవహారాల్లో మీ దక్షత రాణించి...

నా దక్షత బాగానే రాణించింది.

అంతసరుకు కొట్లో యెందుకు కొంత యింట్లోవుంటే మంచిదని యింటికితెచ్చిన్లా చేస్తే అంత సామానూ దగ్గమై పోయింది. నా వ్యాపారదక్షత ఏమి మిగిలింది? కొట్లోనే ఉంచుకొన్నానుకాదురా... భగవంతుడా!

సింహం: తుది క్షణంలో దైవ సహాయం ధన సహాయం లభించి కార్యరంగంలో జయము లాభము చేకూరుతవి...

... ఏ సహాయం లభించింది నాయనా! లాభము గూబల్లోకి వచ్చింది. గొడ్డు గోదా కిరాయి తోలుకునే బండీ, అన్నీ పోయాయి. తుది క్షణం వరకు అన్నీ బైటికి తెచ్చుకోడానికి పెనుగులాడాను, అయినా ఏమీ జయం కలగలేదు.

కన్య: అనుకోని విధందా అదాయం అందివచ్చి అవసరాలు గడుస్తాయి. శ్రమకు తగ్గ ప్రయోజనం సిద్ధిస్తుంది. అవును పంచం, కుంచం పెట్టే బెడా బైట వేసుకుని ఘొల్లుమని ఏడుస్తుంటే సందట్లో సడేమియా అని కొందరికి అనుకోని విధంగా ఆదాయం అందివచ్చి అవసరాలు గడిచాయి. వారిశ్రమ లేకుండానే ప్రయోజనమూ సిద్ధించినమాట నిజమే. కొత్తమంచం 40రూపాయలుపెట్టిబేయించాను. రు, 25 పెట్టి నవారు నేయించాను. కొత్తగా యింటికి నేను అనుకున్న కన్య రావడానికి, అన్ని ఏర్పాట్లు జరిగాయి, ముహూర్తంకూడా పెట్టారు. కాని యిల్లంటుపడంని రోడ్డుమీదకు లాగాను. అంతే ఎవరో ఎత్తుకొనిపోయారు. అనుకోని విధంగానే అయింది ఇంతలో కన్యవస్తుందా?

తుల: అనవసరమైన ఖర్చులు అవేశాంపదారి దారితీస్తవి... అక్షరాలా నిజం బాబూ... నా స్నేహితుడు విషయంలో అదే మీ గ్రహబల నిద్దాంత ప్రకారం అక్షరాల జరిగింది. బిజినూటాకీస్ వక్కనుగ్నిప్రమాదం ఎందుకు జరిగింది? అని నడిరోడ్డు రాత్రి 8 గంటలకు చర్చజోరుగానే నడిచింది. ఎందుకీ అగ్నిప్రమాదాలు పుడుతున్నాయి. ఎవరో వెనకాల ఉన్నారు. అని నా స్నేహితుడు అవేశంగానే అన్నాడు. అవును అనడూ, కడుపు మండిపోతోందేమో? ఒకపోటా? ఒక పేటా? ఎందుకిలా అంటుకుంటున్నాయి. మావాకు నిజంగానే అవేశపడుడు, నడు నడన్నారు. ఎవరో స్పెషల్ బ్రాంచిట ఇంటరాగేషన్ అన్నారు. లాగుడు పెట్లాడు. అందుచేత దాబా అనవసర చర్చలు అవేశాలపదారి తీసిన మాట నిజం నిద్దాంతిగారూ పెయ్యి దణ్ణాలు.

వృశ్చికం: తలచిన పనులు సంతృప్తికరంగా నెరవేరుతవి ... చుట్ట పక్కాలలో శుభసంతోష కార్యక్రమాలపాలంతో సుఖంగా కాలం గడిచిపోతుంది...

గ్రహబలం రోజా మనిషి అల్లాగే అనుకున్నాం. చుట్టపక్కా లందరూ రానూ వచ్చారు. ఇంతలోనే చూచుదారి మంటలు ఎక్కడినుంచి వచ్చినట్టాయో ఘోరతీ నగర్‌లోఉన్నమాయింటిమీదపడ్డగంలో. పెళ్ళివందిరి బూడిదఅయిపోయింది. మామిడి తోరణాలు మాడిపోయాయి. భోజనాలు చేస్తున్న అతిథులు విస్తళ్లపదరి పారిపోయారు. నాయనా! ఎక్కడి సుఖసంతోషాలు...హా మొహోలమీద ఆ రాతే ఉంటే ఇల్లా ఎందుకు బుగ్గి బూడిదఅయిపోను! ఏది కొత్తదద్దం పెట్టి, ఏదిపెళ్ళిహడుకుడు కొన్నషిఫాన్ చీర... ఏమీ వెండికందం ... పట్టుతాపిలాలు... అయ్యో దేవుడా తిరపతి వెంకటేశ్వర స్వామీ! ఏక్కడున్నావయ్యా ఏడుకొండలవాడా! ఆపద మొక్కులవాడా! నువ్వేనా అడ్డుపడక పోయావా స్వామీ ఆడపెళ్ళి వారిచ్చిన ఆరుపేలూముంచే ఎద్దాన్నుగా తెచ్చి అన్ని కొనిపేశాం కదా! తరలి వెళ్ళిపోబోతుంటే ఇల్లా దగా చేస్తావా? స్వామీ! ఏమి బెజవాడ నాయనా ఇది. బెంజేరెత్తించేవాడ కాని! సుఖసంతోషాలతో... అయ్యో గ్రహబలమా! ఏక్కడి బలం?... వృశ్చికం కుట్టినట్టే బలంగా కుట్టావుగదా!

ధనుస్సు: అంతగా అనుకూలించే దినం కాదు...అవును అదినిజమే. సహవాస దోషాన కొన్ని నిందలు మామీదకు వస్తాయి...ఎవరితో సహవాసం? సహవాస దోషంవల్ల స్నేహితునితో కలిసి హ్యూటనికి నేను ఈరోజు నేబెళ్లనే వెళ్లాను పోయి అంత ఓల్డుటౌనులో చిట్టచివరనున్న హోటలే పోనేలపోతినిపో! ఇంటర్వలలో నైనా బైటకువచ్చి పోడఅయినా తాగి బైట పడదుకుంది...అయిపోయిందికా బట్టేస్తు పాలెం...అని చెప్పనే మాటలైనా ఎందుకు విన్నాను కాదు. చివరకు రాత్రి యింటికి వచ్చి కూర్చునుగదా ఏమి మిగిలింది బూడిద...స్నేహదోషం తోటి ఉద్యోగి కదా అని యిద్దరం కలిసి వెళదామనుకుంటే యింత జరుగునా?

మకరం: వృత్తి, వ్యాపార, ధనాదాయ మార్గాలలో మీ ప్రయత్నాలు ఫలిస్తాయి ... ఫలించాయి బాగానే ఫలించాయి...నా సైకిలుపాపుబాబూ...అంతా నాశనమై వృత్తోయింది ... అప్పు తెచ్చిపెట్టిన నాలుపేలూ దగ్గమయ్యాయి.

కుంభం: స్వల్ప అనారోగ్యం ... ఆర్థిక మాంద్యం ... అయితే దైవానుగ్రహం వల్ల...బాగుంతా కాలింది! బొగళోపేలా బొయచుకొని వెళ్ళానో ఎల్లా అవసే పాపను బైటికి తెచ్చాలో నాకే తెలియదు. అందరిలా చూస్తూ పూరుకుంటే నావళ్ళు యిలా కాలేది కాదు. పాపకు మంటలు ఎక్కువ తగులుతాయోనని నా శరీరంలో దాచుకొని బైటికి ఉరికాను.

స్వల్పఅనారోగ్యం ఏమి ... నెల్లాళ్ళకు మంచంమీద నుండి లేస్తే ... అప్పటికి గొప్పమాట!

మీనం: విశేషప్రయత్నాలేచేయడా మీ సంకల్పం సిద్ధిస్తుంది. ఈ చీకటి కొంప విప్పి, కొంచం గాలి, వెలుతురు వచ్చే విధంగా తిరిగికట్టుకోవాలనుకోవడమేగాని ఎన్నళ్ళకు పడుతుం లేదు. ఇప్పుడు విశేషప్రయ లేకుండా ఆపని నెరవేరింది. ఇల్లు పరశురామప్రీతి అయిపోయింది. విజయవాడ మున్సిపాల్టీవారుపైల్ ఇంజక్షన ప్రకారం ఎంటుకని నీరు లభించడంతగు జాగ్రత్తలు తీసుకున్నారు. పైవుల్లో ఎక్కడైనా నీరుంటేకదా! పైర్ యింజక్షను పని చేసేది? అందుచేత పరా: ఈ మూడు లేదీలలో గ్రహబలాన్ని సగటు చేస్తే వచ్చిన ఫలితాలుగాభావింప ప్రార్థన.

'చావకేమి చేస్తాడు'

చావకేమి చేస్తాడు - సామాన్యుడు
చావకేమి చేస్తాడు.
ఒడలు వగిలే ఎండలుకాస్తే
గుండెలు మండే ఆకలివేస్తే
ఆశలన్ని అరుంధతియై
మింటిని అంటీ నాట్యం చేస్తే
చావకేమి చేస్తాడు - సామాన్యుడు
చావకేమి చేస్తాడు.
స్వార్థము, అసూయ పెచ్చుపెరిగి
బంధుప్రీతి నరనరమునకు
పట్టిన లోకంలో
దిక్కులేక, కోరికతీరక
అలమటించే వాడు
చావకేమి చేస్తాడు - సామాన్యుడు
చావకేమి చేస్తాడు.
పాలకులే పీడితులై
పన్నుల పేరిట దోపిడి చేస్తే
ధర్మదేవత కాళ్ళు విరిగితే
బక్కచిక్కిన శల్యకాయుడు
చావకేమి చేస్తాడు - సామాన్యుడు
చావకేమి చేస్తాడు.

— శ్రీ "మణి"

స్వీకారం

శ్రీ సత్యదత్త వ్రతకల్పము

(సహస్ర నామావళి సహితము)

వెల: రు. 1.50

ప్రతులకు:

భమిడిపాటి సుబ్బన్న శాస్త్రి, పాలెం, గోనేడపోస్టు (వయా) సామర్లకోట తూర్పుగోదావరి జిల్లా.

గ్రంథపరిచయం

(రేవ పేజీ తరువాయి)

మణిని చూడాలనే కోరిక కొలది ఆ యింటికి చేరవేశాడు. అందరూ అవమానించారు. శంకర్రావు రాకపల్ల కవిరావులోని కరుణ తలమత్తి రాబూలీని నన్నానించింది. కాబూలీ వలన జీవితానికి కవిరావు బాధపడి అతనికి. భార్యా పిల్లలను చేరుకొనే ఏర్పాటు చేశాడు. స్థస్తంగా కథ యిది.

దీనిపై ఒక విమర్శ అవసరం. రచయితకు హిందీతో ఎంతటి పరిచయం వున్నదో బోధపడదు. కొన్ని హిందీపదాలు సవ్యంగాలేవు. పరాయి భాషపట్ల శ్రద్ధ వహించని కారణంగా (62 పేజి) ఒక పదం బూతుగా దొర్లింది. కాబూలీవాలా సంభాషణలు మరిముద్రణలో సవరించడం అవసరం. కాబూలికి మాతృభాషలోని పదాలు కొన్ని అవసరం, అవుతు ఆ పాత్రకు జీవం కూడుతుంది. చలనచిత్రంలో నటించిన శ్రీ బలరాజ్ సాహనీ కాబూలీ యానను చక్కగా పోషించారు. మూలంలోనూ అలా వుంది. ఈ పుస్తకంలో ఒక సంభాషణ:

"సహీహూ! మైనహీ చోర్! మైనహీ దుష్మన్."

ఉచ్చారణలో ఉని - వివుపు జోడించి నట్లయితే ఈ మాటల అర్థం ఆ పాత్రకు జీవం పోయడాలవు.

ఉత్తర దేశీయుడు వరపడిలో ఆ పదాలు ఇలా వుంటవి "సహీహూ! మైనహీ చోర్ హూఁ! మై సహీ దుష్మన్ హూఁ" లేక "సహీహూ! మై చోర్ నహీ! మై దుష్మన్ భీ నహీ!"

మొత్తంగా పాత్రలోని సంభాషణలన్నీ 'అగ్గిరాముడు'లో రహిమాన్ పాత్రకు అచార్యా ఆత్రేయ వాడిన యానను అనుకరించడం జరిగింది. 'వున్నది-తెల్వార్-శళ్ళు-పుండ్యాళా'-వంటి పదాలు మొత్తంగా రచయిత అభిరుచి ప్రశంసనీయం మరి ముద్రణలో మరికొన్ని మెరుగులుదిద్దుకుంటే ఈ నాటకం ఒక మాణిక్యంలా వుంటుంది.

— మైత్రేయ

శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి

మాజీ భారత ప్రధాని శ్రీ లాల్‌బహదూర్ శాస్త్రి జీవితాన్ని, శ్రీ తుర్లపాటి కుటుంబరావు సంగ్రహంగా దీనిలో వివరించారు.

మా మూలు జీవిత కథ లన్నింటిలాగే దీనిలోకూడా శ్రీ శాస్త్రి ఒకప్పుడు దేశానికి ప్రధాని కాగల లక్షణాలు చిన్నప్పుడాయనలో ఏ విధంగా వ్యక్తమయ్యాయో శ్రీ కుటుంబరావు, వెలకడానికి ప్రయత్నించారు.

మనది ప్రజాతంత్ర దేశం. శ్రీ నెహ్రూ గొప్పప్రజాతంత్రవాది. ఆయన తనవారసుణ్ణి తయారు చేసుకొన్నారనడం అయనకు దేశానికి కూడ అప్రతిష్ఠ. కాని పాశ్చాత్య పత్రికలు, ప్రాతఃప్రభాతంలో కొట్టుకుపోయి భారతదేశ ప్రధాని పదవి శ్రీ నెహ్రూస్వంతం ఎస్టేటు అయినట్టు వారనుదిని ఏరున్నాయిదని చిత్రించడం దాగులేదు.

శ్రీ శాస్త్రి జీవితాలు, విగ్రహపుష్టిలేదు. చాపయంని అవసరంగా భావించే ఇంగ్లీషు చదువూ, విదేశాలలో శిక్షణాలేదు, కాని ఆయన ఒక పెద్ద ప్రజాతంత్ర దేశానికి ప్రధాని అయ్యాడు.

ఈ పదవిలోకి రావడానికి, దాని విజయానికి దేశంలో కొన్ని ప్రత్యేక పరిస్థితులున్నాయి. అపరిస్థితులలో శ్రీశాస్త్రివంటిప్రజ్ఞులు గలవారే నిధాయింపదు దాగలుగుతారు. అదెమిటి? అయన రాణింపడానికి దోహదిన పరిస్థితు లేమిటో పర్యించగలుగుతే శ్రీ కుటుంబరావుగారు పడుపడులను సూచి సాయం చేయగలిగేవారు. ఆ లక్షణాలనూ, పరిస్థితులనూ అయన పేర్కొనలేదు, కాని వానికిగల అంతస్సం బంధానికి ప్రాముఖ్యం ఇస్తే ఈ వారసత్వపు దెడవనుంచి బయట పడేవారు.

మరొకటి - శ్రీ శాస్త్రి మరణించే నాటికి "సర్వెంట్స్ ఆఫ్ పీపుల్సు సొసైటీ"కి రు. 1500 బకాయి తప్ప స్వంత ఆస్తి ఏమీ లేదు. తన కొడుక్కు కూడా పెద్ద ఉద్యోగం పేయించుకోలేదు. నిరాడంబరత్వం ఒక్కటేకాదు. ఈ నిర్మమత్వం నేపథ్యపుష్టి, స్వార్థరాహిత్యం కాదు స్వార్థజ్ఞానమే లేకపోవడం అయనను దేశ ప్రజలెంతో సన్నిహితుణ్ణి చేశాయి.

మరొకటి కూడా కుటుంబరావుగారు ముఖ్యంగా పేర్కొనవలసినది వుంది. భారత పాక్ యుద్ధకాలంలో తూర్పు పాకిస్తాన్‌లో యుద్ధరంగం ప్రారంభించక పోవడంలో చూపిన రాజనీతిజ్ఞత, చైనా అల్టిమేటంకి యిచ్చినసమాధానానికిపున్నంతప్రాముఖ్యమూ వుంది.

ఇటువంటి అతి ముఖ్యమైనఅంశాల్ని వేలికగా చోసేసి అనవసరమయిన వారసత్వపు దెడవను వదిలేసే తపన శ్రీ కుటుంబరావుగారు తమ రచనలో "ప్రజానాయకుడు తమం ప్రవం" పద్ధతిని అనుసరించ బోవడం నిదుత్సాహం కలిగించింది.

వెల: రూపాయిన్నర.

జైహింద్ పబ్లికేషన్స్
పి. బి. నెం. 212, గుంటూరు-2.

ముస్లిం ధర్మదాయములు

ముస్లిములకు సంబంధించిన ధర్మదాయాలు పదిహేను తరహాలని ఆంధ్రదేశంలో వున్నాయి. వీని నిర్వహణకు కూడు లున్నాయి, ఇతర ఆస్తులూవున్నాయి. వాక్ఫ్ కమిషనర్ నిషేధికనుపట్టి ముస్లిం ధర్మదాయాలు అధాయంనుంచి అరుశాతం (వాక్ఫ్ బోర్డుకోసం) విడదీస్తే 203 వేల రూపాయలు వస్తుంది, ఈ అరుశాతం అధాయాన్ని చేరనివ్వక ధర్మదాయసంస్థ వాక్ఫ్ బోర్డును ఎండగట్టి ట్రస్టీలు, మరవల్లీలు ఆ ధర్మదాయాన్నంతా హరిస్తున్నారు. వాక్ఫ్‌బోర్డు ప్రభుత్వం నుంచి తెచ్చిన అప్పును దుర్వినియోగం చేస్తున్నారని అభ్యర్థనిమీదా సభ్యులమీదా ఆరోపణలున్నాయి.

ఆంధ్రదేశంలో ముస్లిం ధర్మదాయాలు ఏవేవి వున్నాయి? వాని అస్తులేంత? వాక్ఫ్ బోర్డు నిర్మాణం, వాక్ఫ్‌చట్టం, అది అమలు జరగని స్థితి, అమలు జరపడానికి ప్రజలు తీసుకోవలసిన శ్రద్ధగురించి శ్రీయుతులు సయ్యద్ మహబూబ్, మహబూబ్ అలం గార్లు ఈ పుస్తకం వ్రాశారు. తెలుగుదేశంలోని కొన్ని ప్రసిద్ధికెక్కిన మసీదులు, దర్గాల చిత్రాలతో ఈ రచన ముస్లిం ధర్మదాయ సంస్థలను గూర్చి సవివరమయిన సమాచారాన్నిస్తుంది. వెల: 1.50 రు. లు ముస్లిం వాక్ఫ్ సంరక్షణ సంఘం బృందావన్ గార్డెన్స్- గుంటూరు-2

సామెతలు

శ్రీ గట్టినేని రామస్వామిచౌదరిగారు చేకరించిన వేయిన్నూట పదహారు సామెతలు దీనిలో వున్నాయి.

అయితే వానిని కూర్చడంలో రచయిత ఇంకొంచెం శ్రద్ధచూపితే బాగుండేది. పాటిమీద గంగానమ్మకు, కూటిమీద లోకువ (మీదేలోకం),సాం(బాం)గలేనిపాలు పోలేదే చాలు, హుర్రుని (సరసుని) నమ్ముకొని పుపుపుని పోగొట్టుపన్నట్లు, మేకు (ఏకు) దీని కొడ్డుదించు కొన్నట్లు మొదలయినవి సవరించవలసిన అవసరంవున్న కొన్ని పుదూహరణలు.

వెల: రు 1.25 లు

శ్రీ వెంకటేశ్వర గ్రంథమాల
చినగొదెలపర్రు.
తెనాలి తాలూకా, గుంటూరుజిల్లా.

Who is Who of Secretaries

భారతదేశంలోని వివిధ రాష్ట్రాలలో వున్న వ్యాపార, వాణిజ్య, పారిశ్రామిక సంఘాల సంస్థల కార్యవర్గాలు, సహాయ కార్యవర్గాల సంగ్రహ జీవితాలు చిత్రాలతోసహా ప్రచురింపబడింది. వ్యాపారసంస్థల కుపయోగకరమయిన ఈ పుస్తకం ఖరీదు రు. 5 లు.

సొసైటీ ఆఫ్ సెక్రటరీస్, మద్రాస్-1

యువజ్యోతి

(ఆవిష్కరణ సంచిక)

చిన్న చిన్న కథలు, సినిమాపాటలు మున్నగునవిగల సచిత్ర మాసపత్రిక ఇది. దీనికి ప్రధాన సంపాదకులు శ్రీ వాడ్రేవు గజపతిరాజు.

సాలువందా రు 5; విడిప్రతి రు0-50

అడ్రసు: యువజ్యోతి పబ్లికేషన్స్ కొప్పూరు పశ్చిమగోదావరిజిల్లా.

రామరావణీయము

రచయిత్రి: యామినీ సరస్వతి

వెల: రు. 0-50

సరస్వతీ సామ్రాజ్యప్రచురణ, జైహింద్ ప్రెస్, కర్నూల్.

వియత్‌నామ్‌లో అమెరికా పాశవిక చర్యలు

వీటినిఆపడానికి భారతదేశం కృషిచేయాలి

1966 లో వియత్‌నామ్‌పై 6,38,000 టన్నుల బాంబులను అమెరికా సామ్రాజ్యవాదులు వేయబోతున్నారు. అమెరికా రక్షణ మంత్రి రాబర్ట్ మెక్‌నమారా గొంతెత్తి మరీ చెప్పిన విషయం ఇదే.

రెండవ ప్రపంచ యుద్ధకాలంలో యూరప్‌లోను, ఆఫ్రికాలోను పాలీన సగటున వేసిన బాంబుల మొత్తంకంటే 75 శాతం ఇది ఎక్కువ. రెండవ ప్రపంచ యుద్ధకాలం మంతటా యూరప్‌రంగంలో ఉపయోగించిన బాంబులలో ఇవి40 శాతం.

బాంబులు వేసే కార్యక్రమాన్ని ఇలా ప్రకటించడంతో, అమెరికా సామ్రాజ్యవాదులు ఎంతదులగతానికైనా బడిగడ్డగంరని స్పష్టమౌతుంది. కాందోడియా. లావోస్‌లపు కూడా యుద్ధం విస్తరించుకుంటుందని వారు అ దేశాలకు బెదరించారు.

"శాంతి సంప్రతింపులు" గురించిన మాట అన్నీ పుత్త మోసమనీ, అబద్ధమనీ ఇవి స్పష్టం చేస్తున్నాయి. వియత్‌నామ్‌లో దురాక్రమణ యుద్ధాన్ని విస్తరించ దలచినప్పుడల్లా, అలాంటి "శాంతి సంప్రతింపుల" గురించి పెద్దరోల పనిచేసే బట్టు మాటాడుతూ ఉంటారు. ఇతే ఇవి వట్టి బూటాటంపు అని ప్రపంచం ఎన్నడో గ్రహించింది.

విషవాయువును తమ దేశం మొట్టమొదట ఎన్నడూ ఉపయోగించదని కీ॥ శే॥ రూజెల్టు అన్నాడు. కాని ఈ నాడు అమెరికా వియత్‌నామ్‌లో మంట బాంబులను, రసాయనిక విషపదార్థాలను, విషవాయువులనుఉపయోగించుతున్నది. అమెరికా అటవిక యుద్ధతంత్రంలో మెక్‌నమారా ప్రకటించిన బాంబుల కార్యక్రమంలో ఒకభాగం మాత్రమే.

రూజెవెల్టు కాలంనుండి అమెరికా చాలా తిరోగమించింది. ఈనాడు ప్రసిడెంట్ జాన్సన్ హిట్లర్ అడుగుజాడల్లో నడవాలని యత్నిస్తున్నాడు.

అమెరికా సామ్రాజ్యవాదులకు ఏదీ పవిత్రంకాదు. ఏదీగౌరవప్రదమైనదీకాదు. అందువల్ల వారవలంబించిన నీరంగాని, రాక్షస చర్యలుగాని ఏదీలేదు.

దారుణ హత్యాకాండ, విధ్వంసం మహాత్మాగాంధీ దక్షిణ వియత్‌నామ్ శ్రీలపూనా సంరక్షణమూనా లేకపోయింది. అందుచేతనే సైగాన్‌లోని ఒక మున్సిపల్ కౌన్సిల్ సభ్యుడు, ట్రాంక్విక్‌కోవ్ అనే అతను, "దక్షిణ వియత్‌నామ్‌లోని 2,50,000 అమెరికాసేనలు తమ దేశం నుండివెనుతిరుగుతాలను దిగువలి చేసుకోవాల్సింద"ని బహిరంగంగా ఏప్రిల్ 22 న కోరాడు.

ఆసియాలోని ఈ శాంతిదూతుక దేశంలో మూకఉమ్మడి చిత్రవధ, గృహదహనాలు, విధ్వంసం, పాశవికత, మానభంగాలు కొనసాగించడానికి పదివేల కి లో మీటర్ల దూరం నుండి ఇక్కడికి వచ్చిన మహానుభావులు వీరు!

1954 - 1965 జూన్ మధ్య అమెరికన్లు 1,70,000 మంది ప్రజలను చంపారు. 8,00,000 మందిని వికలా